ASTROLOGY :

"WHY GROPING IN THE DARK when prof. BIR, the great astrologer of Calcutta is back again at your service. Have your problems about Health Marriage Service bright and dark days for business etc. etc. solved through him. One year reading detailed Rs 7/- replies to 5 questions Rs 3/-

Send date and time of birth or time of writing the letter

Prof. D. BIR, Palmist and Astrologer,
3, Mangoe Lane, Calcutta

ఆంధ్రపత్రిక

317116

విజయ సింధూరము
రక్తపోటు
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హైదరాబాదు-ఏలూరు

The Andhra Patrika, Madras. } Regd No M 1118 Vol 35 No 87 MONDAY 28th JUNE 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

ఉభయులూ అంగీకరించిన ప్రాతప్రతిపాదనలపై భారత-హైద్రాబాద్ ఒడంబడిక

పడమటి బెర్లిన్ నగరవాసులకు వివిధ నాలద్వారా ఆహారపదార్థాల సప్లయి

సోవియట్ రష్యా దిగ్బంధన విచ్ఛిత్తికి పాశ్చాత్య మిత్రమండలి ఎత్తు

బెర్లిన్, జూన్ 26 సోవియట్ రష్యా దిగ్బంధనకు గురియై, నిత్యావసరాదివస్తువులు గూడ లభించక నానాఅవస్థలు పడుచున్న పడమటి బెర్లిను పౌరులకు విమానములద్వారా ఆహారపదార్థములను సప్లయి చేయుటకు, పాశ్చాత్య మిత్రమండలి రాజ్యములు నిశ్చయించుకొన్నవి.

యూరపులో అమెరికన్ విమానములు ఎక్కడెక్కడ వున్నాసరే అవి అన్నీ వెంటనే రప్పింపబడి, పడమటి బెర్లినకు సప్లయిలను చేరవేయుటకే వినియోగింపబడునని, అమెరికన్ మిలిటరీ ప్రభుత్వం శాలూకు ఒక వున్నతోద్యోగి వెల్లడించెను. రేపు పోనుహారమునాడు సుమారు 100 విమానములు, వీటిలో ఎక్కువగా డకోటా విమానములు ఆహారపదార్థములతో, తదితర జీవితావశ్యక వస్తువులతో నింపబడి, ఫ్రాంక్‌ఫర్ట్‌నందలి రెయిన్‌మైన్ విమానాశ్రయము నుండి పడమటి బెర్లినకు బయలుదేరునని అమెరికన్ సైనికోద్యోగి ఒకడు వెల్లడించెను.

పాశ్చాత్య మిత్రమండలి అక్రమిత బెర్లిన్ ప్రాంతములపై మొన్న గురువారం నుండి జీవితావసర వస్తువుల సప్లయి గూడా నిలిపి వేయుచు సోవియటులు ఆస్యా గ్రయోగించుచున్న దిగ్బంధనను ఛేదించుటకు పాశ్చాత్యరాజ్యములు చేసిన తొలిప్రయత్న

(8-వ పేజీ చూడుడు)

రాజౌరీలో దుండగుల దురంతాలు

భారత సేనలకు ముస్లిం యువతి కృతజ్ఞత

జమ్మూ, జూన్ 26. రాజౌరీ నుండి రక్షింపబడిన ఒక ముస్లిం యువతి భారత సైన్యమునకు తన కృతజ్ఞత తెల్పుచు, పాకిస్థాన్‌నుండి వచ్చిన దుండగీండ్రు తమకు సహాయము చేయని ముస్లిములనందరినీ చిత్రహింసలపాలు జేసిరనీ, తన తల్లిదండ్రులను చంపి, తన నగలను దోచుకొని, ఆఖరికి తన మానమునుకూడ భంగపరచిరని చెప్పెను రాజౌరీ ఆక్రమించిన దుండగీండ్రు చేసిన ఘోరచర్యలను కళ్లారా చూచుటకు రావలసినదని ఆమె జిన్నాకు విజ్ఞప్తిచేసినది.

ఢిల్లీలో నిజాం ఏజెంట్ జనరల్ విశ్వాసం

తిరిగి సంప్రతింపులు జరుపుటకు రాజాజీ, నెహ్రూల కలిసెదనని యార్ జంగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 26 "ప్రస్తుత ప్రతిపాదనలనే కొద్దిగా సవరించడం ద్వారా భారత-హైదరాబాదు ప్రభుత్వములకు త్వరలోనే సమాధానము కుదరగలదని నేను ఆశించుచున్నాను" అని ఇక్కడి హైదరాబాదు ఏజెంట్ జనరల్ నవాబ్ జైన్ యార్ జంగ్ "సెంట్రల్ ఫీచర్సు" ప్రతినిధితో సంభాషిస్తూ వెల్లడించారు.

సంభాషణలను తిరిగి ప్రారంభించేనిమిత్తం వెంటనే తాను భారత ప్రధానామాత్యుడు పండిట్ జవహర్లాలు నెహ్రూను, గవర్నర్ జనరలు శ్రీ రాజగోపాలాచారిగారిని కలుసుకొనబోవుచున్నానని వీరు ప్రకటించారు తాము క్రొత్త ప్రతిపాదనలను వేటినీ తీసుకొనిరాలేదని పాత ప్రతిపాదనలనే దాదాపుగా ఉభయపక్షాలూ అంగీకరించెనని వీరు చెప్పారు.

ఐక్యరాజ్యసమితి కాశ్మీరు కమీషను కలుగుటనే ఉద్దేశ్యం తమకుగాని తమ ప్రభుత్వానికిగాని ఏలాంటి నష్టాలేదని వీరు స్పష్టంచేశారు.

తమ సంగతి ఐక్యరాజ్య సమితికి నివేదించాలనే ఉద్దేశ్యం నైజాం ప్రభుత్వానికి లేదని అసందిగ్ధంగా చెప్పగల రా అన్న ప్రశ్నకు నైజాం ఏజెంట్ జనరల్ ఈ విధంగా సమాధానం ఇచ్చారు.

"సంస్థానములో జనబాహుళ్య నిర్ధారణ ఐక్యరాజ్య సమితి పర్యవేక్షణ క్రిందగాని అంతర్జాతీయ వ్యాపుస్థాన అధ్వర్యానగాని నిజరుగవలెననే మా ప్రభుత్వం ఇదివరలో ప్రకటించి యున్నది.

"కాని హైదరాబాద్‌కూ భారతదేశానికి సమాధానము కుదరగలదనే నమ్మకం ఉన్నది గనుక ప్రస్తుతానికి ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితికి నివేదించడం అనేది లేదన్నారు"

విదేశ వ్యాపారం విషయంలో హైదరాబాదు స్వాతంత్ర్యాన్ని కోరుతూ ఉన్నదా అని అడగ్గా హైదరాబాదులో తయారయ్యేసరుకు సంస్థానావసరాలకోసం, మిగతా భారతదేశానికి ఇవ్వడమానేనీ, అప్పటికి మిగతఉంటే ఇతరదేశాలకు ఎగుమతి చేయడమానేనీ నవాబ్ యార్ జంగ్ వివరించారు. హైదరాబాదు ద్రవ్య చలామణి విషయాల్లో భారత రిజర్వు బ్యాంకుద్వారానే వ్యవహరిస్తుందని ప్రత్యేకం వేరే ఒక బ్యాంకును స్థాపించదని వీరు అన్నారు

ఎం. బి. గౌతం ప్రకటన

హైదరాబాద్, జూన్ 25. "ఇండియాతో సంపూర్ణపు దిగు తలంపును విడ

(3వ పేజీ చూడుడు)

పశ్చిమ బెంగాలులో గ్రామారోగ్య కేంద్రాలు

ఆరోగ్యశాఖాధికారి ప్రకటన

కలకత్తా, జూన్ 26 పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోపల 700 గ్రామ ఆరోగ్య కేంద్రములను నిర్మించనున్నట్లు ఆరోగ్యశాఖా డైరెక్టరు పి. కె. ఘటర్జీ నేడు ప్రకటించెను. ఒక్కొక్క కేంద్రమునకు 4 రోగి మంచములు కల ఆస్పత్రి యుండును. మొత్తము 700 కేంద్రములలో 180 క్రొత్తగా నిర్మింపబడి, 510 పాతవి నవీనముగా మార్చబడును. మిగిలిన 60 కాలా కేంద్రములుగా నుండును.

ఈ కార్యక్రమమునకు 2 కోట్ల 20 లక్షల రూపాయల ఖర్చు అగునట.

"కాంగ్రెస్‌ను విచ్ఛిన్నంచేసినవారు దేశాన్నే విచ్ఛిన్నం చేస్తున్నారు"

ప్రస్తుత సమయంలో ప్రజలందరూ ఏకాగ్రచిత్తులై పనిచేయాలని పటేల్ హెచ్చరిక

నేటిప్రమాదంనుండి గట్టెక్కడానికి ఐక్యతఅత్యంతావశ్యకం

లక్నో, జూన్ 26. "నా చూపుకు అందినంతలో భారత దేశమును ఏకముగ, ఒక్కటిగ ఉంచగలిగినశక్తి, సంస్థ ఒక్క కాంగ్రెస్ మాత్రమే కన్పించుచున్నది. మీరు కాంగ్రెస్‌ను విచ్ఛిన్నము చేసిన మీరు దేశమునే విచ్ఛిన్నముచేసిన వారగుదురు. విమర్శ అనునది ఉండరాదనే నా అభిమతము కాదు. అలా చెప్పుట నా పనిగాదు. వాస్తవమునకు విమర్శలేక ఏ ప్రభుత్వము వర్ధిల్లజాలదు.

"మనము సామాన్య ప్రభుత్వములకు అంతంతమాత్రముగా పాధ్యపడవట్టి అవాంతరముల వెన్నింటినో అధిగమించితిమి అయినను జాతిజనకుని మరణమువలన దేశమునంతను అంధకారమే ఆవరించి యున్నది ఇట్టి పరిస్థితులలో కొత్త సమస్యల సృష్టించుట, ప్రతిబంధకములను కల్పించుటగాక, ప్రస్తుత మున్న సాంఘిక, ఆర్థిక కూపము నుండి దేశమును ఉద్ధరించు మహాకార్యమున యావన్మంది సమైక్యము కావలెను. అదే ప్రతిఒక్కరి విధి, ధర్మము" అని భారత అధినివేశ ఉప ప్రధానామాత్యుడు సర్దార్ వల్లభాయ్ పటేలు నేడు వెల్లడించిన ఒక దీర్ఘ ప్రకటనయందు హెచ్చరించెను

"ప్రస్తుతము సంయుక్త రాష్ట్రములందనేక నియోజకవర్గములనుండి రాష్ట్ర శాసనసభకు ఉప ఎన్నికలు జరుగవలసిన్నది. ఈ ఉప ఎన్నికలు ఎందుకు జరుగవలసివచ్చినవో, అందుకు కారణమైన పరిస్థితులేమో విచారించిన విచారము కలుగక తప్పదు ఇది అత్యంత శోచనీయమైన విషయం. ప్రస్తుతావసరము సమైక్యత, సర్వశక్తుల సంఘటితపరచుట అని నేను పలుమారులు ఉద్ఘాటించియుంటిని వివాదములకు, తర్కవితర్కముల కిది సమయము గాదు. మన విభేదములను విస్మరించి, ఏకలక్ష్యముతో, తటస్థదృష్టితో, ఏకచిత్తముతో నేడు దేశమును ఎదుర్కొనుచున్నట్టి వివిధ, అత్యంత ప్రధానసమస్యల పరిష్కారమునకు కలిసి కట్టుగ కృషిచేయవలసిన సమయమిది. మనము ఈ విధముగా పనిచేయకున్న దేశభవిష్యత్తుకే గాక, వర్తమానమునకు కూడ తీరని ముప్పును ఘటిల్ల

(8-వ పేజీ చూడుడు)

ఢిల్లీ మేజస్ట్రీటు కోర్టులో ఫైళ్ల దొంగతనం

న్యూఢిల్లీ, జూన్ 26 పి ఎస్ భాసోను ఒక ఢిల్లీ మేజస్ట్రీటు కోర్టులో బాయిబాకీసిన కేసులకు సంబంధించిన పత్రములు దొంగిలింపబడినవి.

బెర్లిన్‌లో రష్యన్ మిలిటరీ గవర్నర్ మార్షల్ సోకొలొవిస్కీ అరెస్టు, విడుదల

అమెరికన్ పోలీసు లచర్య

బర్లిన్, జూన్ 26 సోవియట్ మిలిటరీ గవర్నరైన మార్షల్ సొకొలొవిస్కీని నిన్నసాయంత్రం అమెరికన్ ఆక్రమిత బెర్లిన్ నగర ప్రాంతంలో, అమెరికన్ మిలిటరీ పోలీసులు అరెస్టుచేసిరి కాని అమెరికన్ మిలిటరీ గవర్నర్ లూసియస్‌క్లే ఉత్తరువుపైన విడిచిపుచ్చిరి

మార్షల్ సొకొలొవిస్కీ కారు అమెరికన్ ఆక్రమిత నగరప్రాంతంలోకి వచ్చుటచే, అమెరికన్ మిలిటరీ పోలీసులు, మార్షల్ కారును ఆపి, ఆయనను మిలిటరీ పోలీసు స్టేషనుకు తీసుకొనివెళ్లిరి. సొకొలొవిస్కీ కారును అటకాయించి, ఆయనను అరెస్టు చేసినట్లు, అమెరికన్ కర్నల్ ఒకడు పోలీసు స్టేషనునుంచి టెలిఫోన్ ద్వారా, అమెరికన్ మిలిటరీ గవర్నర్ లూసియస్‌క్లేకు తెలియపర్చగా, మార్షల్ సొకొలొవిస్కీని వెంటనే విడుదల చేయవలసిందిగా క్లే ఉత్తరువు చేసెను

మార్షల్ సొకొలొవిస్కీకి క్షమాపణ లేఖను పంపినట్లు క్లే వెల్లడించెను

హైదరాబాద్‌కు వెళ్లే విదేశీయులను ఆపివేసే అధికారం

సరిహద్దు జిల్లాలలో సి. పి. ప్రభుత్వచర్య

నాగపురము, జూన్ 26 : 1948 సం॥పు 'విదేశీయుల ఉత్తరు'వు వల్ల తమకు చేకూరిన అధికారము ననుసరించి మధ్య రాష్ట్రముల ప్రభుత్వమువారు హైదరాబాదు సరిహద్దుననున్న చాందా, ఆదిలాబాదు, బుల్దానా, యావత్‌మల్ జిల్లాలను 'సురక్షిత ప్రాంతము'లుగా ప్రకటించిరి. హైదరాబాదు సరిహద్దుననున్న ఈ నాల్గుజిల్లాలలో ఒక్క చాందా సి పి లో నున్నది. తక్కిన మూడు బేరారులో నున్నవి

గత కొలదిమాసములలో భారతయూనియను పౌరులు కానివారిని హైదరాబాదు వెళ్లనిచ్చుట అత్యంతము అనుచితమని భావింపబడుచున్నది. ఇట్టివారు నిజామ్ సేనలలోనో రాజకీయసంస్థలలోనో చేరుటకు వెళ్లుచున్నారని తెలిసియున్నప్పుడు వారిని పోనిచ్చుట అత్యంతము అనుచితము. కనుక హైదరాబాదు సరిహద్దున, ఈ రాష్ట్రములోనున్న నాల్గుజిల్లాలకు 1948 సం॥పు విదేశీయుల ఉత్తరువునందలి మరతులను వర్తింపజేయుట ఉచితమని తలపబడినది.

ప్రస్తుత స్థితిగతులలో భారతయూనియను పౌరులు కానివారిని హైదరాబాదు వెళ్లనిచ్చుట అత్యంతము అనుచితమని భావింపబడుచున్నది. ఇట్టివారు నిజామ్ సేనలలోనో రాజకీయసంస్థలలోనో చేరుటకు వెళ్లుచున్నారని తెలిసియున్నప్పుడు వారిని పోనిచ్చుట అత్యంతము అనుచితము. కనుక హైదరాబాదు సరిహద్దున, ఈ రాష్ట్రములోనున్న నాల్గుజిల్లాలకు 1948 సం॥పు విదేశీయుల ఉత్తరువునందలి మరతులను వర్తింపజేయుట ఉచితమని తలపబడినది.

మెత్తని మరియు విచిత్ర రంగుల



మీనుగు నూర్కు తివాసీలు మన్నికకు పేరుపొందినవి నేలపైన, పెట్టపైన పరచుటకు, ఆసనములకు మిక్కిలి ఉపయోగకరమైనవి

వినతములకు దయతో, క్రింద పేర్కొన్న స్టాకిస్టులలో మీకు దగ్గరగా నున్న వారికి వ్రాయండి.

బిర్లా జ్యూట్ మ్యాన్యుఫాక్చరింగ్ కం॥ లి॥
మేనేజింగ్ ఏజంట్సు: **బిర్లా బ్రదర్స్ లిమిటెడ్.**
8, రాయల్ ఎక్స్ఛేంజ్ ప్లేస్, కలకత్తా.

స్టాకిస్టులు

మద్రాసు —వి ఎం రత్నమ్ 17 జనరల్ ముత్తయ్య మొదలి వీధి
మైసూరు సంస్థానము —కృష్ణకుమార్ మాల్పాని అండ్ కో. 4/1 గాంధినగర్, బెంగుళూరు
హైదరాబాదు సంస్థానము.—పెనిన్‌సులర్ ప్రొడ్యూస్ కంపెనీ ఆంధ్రా యిన్ న్యూరెన్సు బిల్డింగ్సు, కింగ్స్వే, సికింద్రాబాద్ (దక్కన్)
గుంటూరు, నెల్లూరు, చిత్తూరుజిల్లాలు -మోదరన్ ట్రేడ్ ప్రమోటర్సు, గాంధినగర్, బెజవాడ
విశాఖపట్టణము, గోదావరి, కృష్ణాజిల్లాలు.—శ్రీపాద రామయ్య, కాకినాడ
కృష్ణమండలాలు —ఇండియా ట్రేడ్ సర్వీస్, అరండల్‌పేట, గుంటూరు

బ్రిటిష్ సామ్రాజ్య విచ్ఛిత్తి

చర్చిల్ విలాపం; నెహ్రూప్రభుత్వంపై విమర్శ

లండన్ జూన్ 26 "అరవ జార్జిరాజు భారత పార్శ్వభాగ విరుదును వదిలివేయడం అత్యంత విషాదహేతువైన సంఘటన. భారతదేశమున బ్రిటిష్ సామ్రాజ్యమును గాలికి వదలివేసిన సందర్భమున ఇప్పటికప్పుడె 50 లక్షలమంది తమ ప్రాణముల నర్పించి తత్ఫలితముల అనుభవించిరి. భారత ప్రజానీకము అనేక ఇక్కట్టులను, దారుణ చిత్రవధలను అనుభవింపవలసిన దయ్యెను" అని బ్రిటన్ మాజీ ప్రధాని కన్సర్వేటివ్ పక్షనాయకుడు విన్‌స్టన్ చర్చిల్ నేడిచట జరిగిన పక్షప్రతినిధుల సభలో ఉపన్యసించుచు ఉద్ఘోషించెను

బ్రిటిష్ సామ్రాజ్య విచ్ఛిత్తికు విలపించుచు విన్‌స్టన్ చర్చిల్ తమ ప్రసంగములో ఇంకా ఈ విధముగ చెప్పెను

"ఈ దుస్సంఘటనలకు బాధ్యత అంతయు ఒక్క పక్షమువారిది అని చెప్పుటకు వీలుగాకున్నను, సోషలిస్టులు అధికారము తమ హస్తగతమైన వెంటనే మనము ఎంత కాలముగనో కష్టపడి కట్టుకున్న ఆ అత్యద్భుత సామ్రాజ్య సౌధ నిర్మూలనా కలాపమునకు అమితోత్సాహముతో ఉపక్రమించిరి వారు భారత ప్రజల అష్టకష్ట

(8-వ పేజీ చూడుడు)

కాంగ్రెస్ కార్యవర్గసభ

న్యూఢిల్లీ, జూన్ 26. కాంగ్రెస్ కార్యవర్గం ఢిల్లీ ఏ. ఐ. సి సి కార్యాలయములో జూలై 1 వ తేదీ ప్రొద్దున 8-30 కు సమావేశమగును.

అస్సాం ఆహారమంత్రి నిరాహారదీక్ష

రాష్ట్రంలో ఆహార విషమపరిస్థితే కారణం

షిలాంగ్, జూన్ 26. అసామ్ ఆహార శాఖ మంత్రి శ్రీ ఒమియోకుమార్‌దాస్ గారు ఆరురోజులనుండి ఉపవాసం చేయుచున్నారని నేడు వెల్లడిచేయబడినది.

రాష్ట్రమునందు విషమముగా నున్న బియ్యపు పరిస్థితి మరింత అధ్వాన్నమై నప్పుడు సామాన్యజనుల కష్టములలో పాలు పంచుకొనుటకుగాను ఉపవాసముచేయు అసాధారణ చర్యకు ఆహారశాఖ మంత్రి గడంగెనని తెలియుచున్నది. ఉపవాసము మానవలెనని మిత్రులు ఆహారశాఖమంత్రిని ప్రార్థించిరి. కాని యింతవరకు ఆయన ఉపవాసము మానలేదు.

నేడు పత్రికా ప్రతినిధుల సభకు హాజరైన శ్రీ ఒమియోకుమార్‌దాస్ గారు చాలా బలహీనముగా నున్నట్లు కనబడెను.

అసామ్ ప్రభుత్వమువారు బియ్యపు కంట్రోలును నేటినుండి తొలగించిరి.

ధాన్యసేకరణము తగ్గుటచేత ఈ నిర్ణయము గావింపబడెను. రాష్ట్రం మొత్తం మీద జూచినయెడల పడ్డకరత లేమియు లేదు. షిలాంగులో ఈ తేదీన బియ్యము మణుగుకు 65 చొప్పున అమ్ముచున్నది

జూన్ 30-న ఢిల్లీకి కాశ్మీర్ కమిషన్ ఉద్యోగి వచ్చే సూచన

ఇటీవలి సందేశాలకు ఇండియా సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 26. ఐక్యరాజ్య సమితి కాశ్మీరు సంఘమువారినుండి నిన్న వచ్చినమూడు లేఖలకు నేడు ఇండియాప్రభుత్వమువారు తత్సంఘాధ్యక్షునికి ప్రత్యుత్తరము పంపినట్లు తెలియుచున్నది. కమిషనుకును వారి సిబ్బందికిని అవసరమైన యేర్పాట్లుచేయుటకు కమిషను సిబ్బందిలో నొకడు జూన్ 30 వ తేదీన న్యూఢిల్లీవచ్చునని అనుకొనుచున్నారు తమ సభ్యులగమనా గమనములకుగాను కమిషనువారు ప్రత్యేకముగా ఒక విమానమును అద్దెకు పుచ్చుకొనిరని తెలియుచున్నది. కమిషను వారికి యేర్పాట్లుచేయుటకు కమిషనుకార్యదర్శి స్వకీయప్రతినిధి రిచర్డు సైమండ్సు జపానునుండి శుక్రవారమునాడు కరాచీ రావలసి యుండెను కాని ఆయన ఆదివారం సాయంకాలము వచ్చునని నమ్మకముగా తెలియుచున్నది.

కాశ్మీరుకమిషనులో ఈ క్రిందివారు సభ్యులు, ప్రత్యామ్నాయసభ్యులు, సలహాదారులు, కార్యాలయ సిబ్బంది యని తెలియుచున్నది

రిచార్డ్ జె. సిరి—అర్జంటైనా ప్రతినిధి.
ఎగ్బర్టు గ్రాఫె—బెల్జియమ్ ప్రతినిధి.
హారిగ్రాఫే—ప్రత్యామ్నాయ ప్రతినిధి.
అల్ ఫ్రెడో లోనో—కొలంబియా ప్రతినిధి.
హర్మాన్ డో సాంపర్—ప్రత్యామ్నాయ.
ఎమిలియో జోజస్ కాస్టెల్—జపాన్ ప్రతినిధి.
జె. క్లహార్ హుడ్లీ—అమెరికా ప్రతినిధి.
సి. హారీఓక్స్—ప్రత్యామ్నాయ
మేజర్ ఫ్రాన్సిస్ స్మిత్—అమెరికా సలహాదారు.
జె. ఎస్. స్లీ ఆడమ్సు—సలహాదారుడు.
హారిసన్ ట్రూప్—కార్యదర్శి సైపిస్టు.
విలియమ్‌సన్—కార్యాలయ కార్యదర్శి సైపిస్టు.
ఎరిక్ కోల్బన్—ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరలు స్వకీయప్రతినిధి.
డా॥ ఆర్నాల్డు కన్‌స్టు—ప్రధాన కార్యదర్శి
డా॥ హెన్రీబ్లోర్—డెప్యూటీ ప్రధాన కార్యదర్శి
ఆర్. రిచర్డు సైమండ్సు—సెక్రటరీ జనరలు స్వకీయప్రతినిధి సలహాదారు.
అలీఅహ్మద్—సహాయ కార్యదర్శి.
ఆర్థర్ జి. కాంబెల్—సహాయ కార్యదర్శి,
విలియమ్ ఫిలార్కు—ప్రచార శాఖాధికారి,
డా॥ ఫ్లాడోమిర్ బ్రాజర్—పరిపాలనా సంబంధమైనట్టి, ఆర్థిక సంబంధమైనట్టి విషయములలో సలహాదారు.

ఈ కింది రెండు స్త్రీలు సైపిస్టులు—మిస్ ఎల్. ఏ. క్రాఫర్డు, మిస్ మెరీ ఎల్లింటన్, మిస్ పెనిలీ లీఫోర్డు, మారియల్ హ్యాన్లాయినీసతి, మిస్ పౌలైన వెల్జిన్.

మీ గృహానికి

ఒక మాతన శోభ

ఒక నూతన కళ

మా విశేష ఫ్యాక్టరీలో తయారయిన రాజధాని అంతట మా ఎంపోరియములో లభించు మద్రాసు విశేష వస్త్రాలు. కనికర గృహాలంకరణార్థమై నాణ్యతకు, అసమానమైన విలువకు ప్రఖ్యాతగడించినవి. మానవ సౌకర్య విధానమును పరిపూర్ణ రంగులలో, తళుకులతో తయారు చేయబడియున్నవి.

మా విశేష వస్త్రములన్ని తెలుపు రంగు, దీర్ఘకాలము మన్నగలగునవి, తూడుటకు మర్దుట గామంచుటకు తయారు చేయబడినవి.

కిటికీ పడ్డలు, తలుపు తెరలు, పరదాలు, టేబిల్ క్లాత్స్, అలమారాలు, బుక్ కవర్లు, పిల్లలకు తెరలు మొదలైనవి, టేబిల్ క్లాత్స్, మఫ్లర్లు, తువాళ్లు, బాంగీలు, పక్షరీయాలు, దోమ తెరలు, పెట్టెలు, పిల్లి, అన్నిటా కొనుడి.

ముఖ్యాన్ బో-అపరేటివ్ హోండ్ లూం వస్త్రములు

ఆకర్షణీయమైన ఖరీదులలో ప్రత్యేక స్టాలు.



మద్రాసు పబ్లిసిటీ లూం పబ్లిసిటీ ప్రొవిన్షియల్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్,
జనరల్ సేల్స్ డిపార్ట్మెంట్, 84, పాంతియన్ రోడ్డు,
ఎగ్మూరు — మద్రాసు.

భమిడిపాటి రామేశ్వరరావు రచనలు

నంపుటాలు సిద్ధముగా ఉన్నవి. ఒక్కొక్కటి ఒక్కొక్క రూపాయి ఇవి ఇతరులవి నవలలు నాటకాలు కథలపుస్తకాలు చాలా ఉన్నవి. అన్ని బుక్ షాపులలో దొరుకును. [illegible] నరసన్నపేట పోస్ట్, శ్రీకాకుళం జిల్లా.

[illegible] కలవారి సేవయే [illegible]

మీరు మొదటి రకపు

[illegible]

అలుసు తప్పకుండా — టైరులోనికి గాలి కొట్టుట

[illegible]

టైరులోనికి గాలి కొట్టుట: [illegible]

[illegible]

[illegible]



ఇండియా సూపర్ టైర్లు

[illegible]

కమ్యూనిస్టుల దురంతాలు

కె. బి. మీనన్ ప్రకటన

మదరాసు, జూన్ 26: అఖిల భారత పోలిటిక్సు పార్టీ సంయుక్త కార్యదర్శి డా॥ కె. బి. మీనన్ గారు యీ క్రింది ప్రకటన చేసిరి. నేను జూన్ 10 వారం రోజులపాటు ఉత్తర మలబారులోని చిరక్కాల్, కొట్టాయం, కురుంబనాడ్ తాలూకాలలో పర్యటించినాను. ఈ ప్రాంతాలలో కమ్యూనిస్టుల దురంతాల వలన ప్రజలు భయక్రాంతులగుచున్నారు. కమ్యూనిస్టులు యీ భుక్పర్యటనలనుండి తమను తాము రక్షించుకొనుటకు గాను ప్రభుత్వమున ప్రజలు పౌరరక్షణ దళములు నిర్మించినారు. ఈ దళముల నిర్మాణమును కడ ఎక్కువ కృషిచేసినవి పోమలిస్టులే. తరువాత కాంగ్రెసువారు పౌరరక్షణ దళముల నిర్మాణమునకు పూనుకొని పోమలిస్టులను నెట్టివేసినారు. కమ్యూనిస్టు పార్టీనుండి రాజీనామా నిచ్చినవారు ఈ దళములలో ప్రవేశించి పోలీసులతో కలసి, తమ పూర్వపు వ్యక్తిగతకక్షలను తీర్చుకొనుటకు గాను అర్ధరాత్రివేళ, అజ్ఞాతవాసం గడుపుచున్న కమ్యూనిస్టులను పట్టుకొనుట కను పేరుతో, అమాయకులను పేదజనులను ఇండ్లపైబడి వారిని అన్నివిధాలా బాధించుచున్నారు. కమ్యూనిస్టుల దౌర్జన్యమునకు కడపారి బలిఅయి దుర్భర జీవితమును గడుపుచున్న యీ బీదజనులు తిరిగి యీ దళములలో కొత్తగా చేరిన వాలంటీర్ల హింసలకు గురిఅగుచున్నారు. ఈ విషయమై ప్రభుత్వము వెంటనే తగుచర్య తీసుకొనవలసిందని కోరుచున్నాను. పోలీసులు కూడ తమ హద్దులనుదాటి ప్రజలను హింసించుచున్నారు. బీదకమ్యూనిస్టు ఇండ్లను పరశురాము క్రీతి చేయుచున్నారు. కాని భాగ్యవంతులైన కమ్యూనిస్టుల జోలికి పోవుటలేదు. ఈ ప్రాంతములో శాంతిభద్రతలు పరిస్థితులుకూడ ఏర్పడుచున్నవి. వాడాపు 100 కుటుంబాలు తిరిగి, కట్టుబట్టలు ఉండుటకు యిల్లులేక అల్లాడిపోవుచున్నారు. ఈ నిరాశ్రయులను రక్షించవలసిన బాధ్యత ప్రతిపౌరునిమీద ఉన్నది. వీరి సహాయార్థం సోమలిస్టుపార్టీ ఒకనిధిని ఏర్పాటు చేసినది. ఈ నిధికి విరాళము తివ్వదలచుకొన్నవారు కె. టి. జాతీంద్ర జాఫ్, న్యాయవాది, కెడ్మన్ స్ట్రీట్, చిగుపాట్ జిల్లా అందించవలసిందని కోరుచున్నాను.

నగరములో కమ్యూనిస్టుల అరెస్టు

చెన్నపట్నం, జూన్ 26: నిన్నరాత్రి నైట్ పోలీసు సిబ్బంది కమ్యూనిస్టు, కమ్యూనిస్టు అభిమానులను పోలీసులు సోదాచేసి, కంకరన్ వాయర్, పంతానం, రాధాకృష్ణన్ గారలను అరెస్టు చేసిరి.

అరెస్టు

మదరాసు ప్రజారక్షణ చట్టంక్రింద కుమ్మరి పెరుమాళ్లుగారిని తిరువత్తియూరులో పోలీసువారు అరెస్టుచేసిరి.

ఆత్మకూరు

ఆత్మకూరు జూన్ 26: పెరుగోడు గ్రామంలో మరికొందరు కమ్యూనిస్టులను పొనాక పోలీసు సబిన్‌స్పెక్టరు అరెస్టు చేసెను. వీరు కర్నూలుకు పంపబడిరి.

రాజమండ్రి

రాజమండ్రి, జూన్ 26: పొనికి జిగర్ కర్మాగార యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులను, కమ్యూనిస్టులను అక్ష ఆకుల పాపారావు, రెడ్డం ప్రకాశరావులను పోలీసులు అరెస్టు చేసిరి. స్వ. వి.

కమ్యూనిస్టుల అరెస్టు

నిడుదవోలు, జూన్ 26: ఇటీవల జానూడి గ్రామంలో కాంగ్రెసువారి ఇళ్లపై కమ్యూనిస్టులు దాడి జరిపిన సందర్భంలో, గోళ్లమూడి పాడుగ్రామంలో పొమ్మారు పోలీసులు మరి 6 గురు కమ్యూనిస్టులను అరెస్టు చేసిరి. స్వ. వి.

కోలవెన్ను

కోలవెన్ను, జూన్ 25: ఈ గ్రామం నుండి 20 మంది కమ్యూనిస్టులు తమ పార్టీ సభ్యత్వములకు రాజీనామా యిచ్చి వారని గ్రామ కాంగ్రెసువారు తెలియజేసిరి.

సత్తెనపల్లిలో ప్రసూతి వైద్యశాల

విజయవాడ, జూన్ 24: గుంటూరు కాథలిక్ మిషన్‌వారు సత్తెనపల్లిలో ఒక ప్రసూతి వైద్యశాలను నిర్మించుటకు నిశ్చయించినారు. ప్రసూతి వైద్యశాలల నిర్మాణ గాంధీజీ నిర్మాణ కార్యక్రమంలో ఒక ముఖ్యభాగం. కాబట్టి ప్రజలందరు విరివిగా విరాళము లిచ్చి యీ వైద్యశాల నిర్మాణయత్నమును విజయవంతం చేయవలసిందని కోరుచున్నాను. అని రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శిగారు వ్రాసిరి.

కీ॥ శే॥ శ్రీ కె. జగన్నాథరావుగారు

విశాఖపట్నం, జూన్ 25: వ్యవసాయ శాఖ డెప్యూటీ డైరెక్టరు శ్రీ కె. జగన్నాథరావుగారు హృద్రోగంవలన నిన్న అరకులోయలో అకస్మాత్తుగా మరణించిరి.

కాంగ్రెసు ఆదర్శాలు

లచ్చన్నగారి ఉద్బోధ

తుంపాల, జూన్ 22: "68 సం॥ నుండి ప్రజాసేవచేయుచు ప్రజల పక్షాన పనిచేయుచున్న జాతీయ కాంగ్రెసు, పేట్టుబడిదారుల, స్వార్థపరుల ప్రాబల్యమునకులోనై తన ఆదర్శములను విస్మరించినదని కొన్ని స్వార్థపూరిత రాజకీయ పక్షాలు ప్రచారం చేయుచున్న ప్రచారం కల్ల" అని గోదావరిజిల్లా ఫ్యాక్టరీ లేబరుసీటు ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి సర్దార్ లచ్చన్నగారు ఎన్నికల ప్రచార సందర్భంలో యిక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసించుచు చెప్పిరి. సభను ప్రారంభించిన స్థానిక కాంగ్రెసు నాయకులు శ్రీ కె. సుబ్బరాజుగారు లచ్చన్నగారి కార్మికసేవను ప్రకటించిరి. కార్మిక కుటుంబంలో పుట్టి, కార్మిక జనోద్ధరణకై కృషి చేయుచున్న లచ్చన్నగారికే కార్మికులందరు ఓట్లనివ్వవలసిందని సుబ్బరాజుగారు విజ్ఞప్తిచేసిరి. సర్దార్ లచ్చన్నగారు మూట్లాడుచు ఉదయం 7 నుండి రాత్రి 9 వరకు ఫ్యాక్టరీ లేబరుసీటు ఎన్నికలలో పోటీచేయునది వ్యక్తులు కాదనీ, దేశంలోగల ప్రధాన రాజకీయ పక్షాల పోటీ అనీ చెప్పిరి. ఈ రాజకీయ పక్షాలలో ఏ పక్షమును బలపరచుట ద్వారా తమ నిత్య జీవితావసరములు యీ తీరగలవో నిర్ణయించుకోవలసిన బాధ్యత కార్మికులదే. గత 68 సం॥ చరిత్రను పరిశీలించిన జాతీయ కాంగ్రెసు ప్రజల అభివృద్ధికి ఏ విధంగా కృషిచేయుచున్నదో స్పష్టపడిగలదు. కాంగ్రెసు పెట్టుబడిదారుల, స్వార్థపరుల చేతుల్లో పడిపోయిందని పోమలిస్టులు, కమ్యూనిస్టులు ప్రచారము చేయుచున్న ప్రచారము పూర్తిగా కల్పితము. కాపుటి నిర్మాణ కార్యక్రమంలోని 14 అర్థిక, సాంఘిక పునర్నిర్మాణ సూత్రాలే నేటి జాతీయ కాంగ్రెసు ఆదర్శాలు. ఈ ఆదర్శాలు ఆచరణలో పెట్టినపుడే దేశంలో రామరాజ్యం ఏర్పడగలదు. జాతీయ కాంగ్రెసు అతుంతరీక్ష ఫలితంగా స్వాతంత్ర్యము వచ్చినది. కేంద్రంలోను, రాష్ట్రాలలోను ప్రజాప్రభుత్వము లేర్పడినవి. అధికారములోకి రాగానే ప్రజాప్రభుత్వాలు అనేక క్లిష్టపరిస్థితుల పెదుర్కొనవలసి వచ్చినది. ఈ పరిస్థితులలో కొన్ని స్వార్థపర రాజకీయపక్షములు దౌర్జన్యయుత విప్లవముద్వారా ప్రజాప్రభుత్వమును కూలద్రోసి అధికారమును హస్తగతం చేసుకొనవలెనని ప్రయత్నించుచున్నారు. ప్రస్తుత ప్రజాప్రభుత్వాలు కార్మికక్షేమమే ప్రధానలక్ష్యంగా పనిచేయుచున్నది. కార్మికులు ప్రభుత్వానికి అండగా నుండవలెను. కార్మికులందరు జాతీయ కాంగ్రెసు తమ సంస్థగా భావించి దానిని బలపరచవలెను. అని లచ్చన్నగారు చెప్పిరి.

తూర్పుగోదావరి జిల్లాలో లచ్చన్నగారి పర్యటన

కాకినాడ, జూన్ 22: "దేశమునకు స్వాతంత్ర్యము వచ్చినది. ఇది రాజకీయ స్వాతంత్ర్యమే. దీనివాధారంగా తినుకొని ప్రజలందరు ఆర్థిక, సాంఘిక, నైతిక పురోభివృద్ధికి కృషిచేయవలెను. జాతీయ కాంగ్రెసు యీపురోభివృద్ధికి కృషిచేయుచున్నది. కాబట్టి ప్రజలందరు ముఖ్యంగా కార్మికులు జాతీయ కాంగ్రెసును బలపరచవలెను." అని సర్దార్ లచ్చన్నగారు తూర్పుగోదావరిజిల్లా తుని, కత్తిపూడి, గొల్లప్రోలు, పిఠాపురం, పాత్తపట్నం, ఉప్పాడ, కార్మిక కేంద్రములలో ఎన్నికల ప్రచార సందర్భంలో జరిగిన బహిరంగసభలలో ఉపన్యసించుచు చెప్పిరి.

లచ్చన్నగారి పర్యటన

పామర్రు, జూన్ 24: విశాఖ, గోదావరిజిల్లాల ఫ్యాక్టరీ లేబరు సీటు ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి సర్దార్ గౌతులచ్చన్నగారు తమ తూర్పుగోదావరి జిల్లా పర్యటన సందర్భంలో నిన్న పెద్దాపురం, ప్రత్తిపాడు, కిర్లంపూడి, పామర్రు పట్టణములలో పర్యటించిరి. ఆ సందర్భమున జరిగిన కార్మికసభలలో లచ్చన్నగారు కార్మికులందరు తమ పురోభివృద్ధికొరకు జాతీయ కాంగ్రెసునే బలపరిచవలసిందని ఉద్బోధించిరి.

అగ్నిప్రమాదబాధితులకు సహాయం

నిడుదవోలు, జూన్ 22: మూచవరం అగ్నిప్రమాదంలో నష్టపోయినవారికి ఒక్కొక్కరికి గాండు తాడిపెట్టను, 200 తాటి ఆకును యివ్వవలసిందిగా పామర్రు తహశీల్దారుగారు కలెక్టరుగారికి సిఫార్సు చేసిరి. (స్వ. వి.)

గాంధి చిత్రపటావిష్కరణ

బళ్లారి, జూన్ 21: వేదవతి స్థానికజిల్లా బోర్డు హైస్కూలులో జిల్లా జడ్జి ఎ. ఎస్. పి. అయ్యర్ గారు గాంధీజీ చిత్రపటమును ఆవిష్కరించిరి. తిరువాంకూరు జిల్లా కలెక్టరు అనంతరావు గారు కె. ప్రభాకరరావుగారి చిత్రపటమును ఆవిష్కరించిరి. (స్వ. వి.)

ఇన్‌స్పెక్టరు భార్య హత్య కేసు

ముద్దాయికి సెమన్సు విచారణ

మదరాసు, జూన్ 27: ఇన్‌స్పెక్టరు భార్య సేలమ్మగారును హత్యచేసిన నేరానికై కాశీ విశ్వనాథన్ (ముద్దాయి) సెమన్సు విచారణకు పంపాలని ప్రధాన మేజస్ట్రేటు నిన్న తీర్పు చెప్పెను.

ముద్దాయి జనవరి 8 వ తేదీన మదరాసులోని, హోటలులో బసచేసి, పోలీసు ఇన్‌స్పెక్టరు ముత్తుస్వామి పిళ్లకు తనకు గల దూరపుబంధుత్వం అవకాశంగా తీసుకొని, ప్రకాశ్ అనే పేరుతో కలిసి (యీ ముద్దాయి యింకా దొరకలేదు) జనవరి 11 వ తేదీన ఇన్‌స్పెక్టరు ఇంటికి పోయి, అతని సామానులు కట్టుటకు తోడ్పడెను.

ముద్దాయి, ఇన్‌స్పెక్టరు భార్య సేలమ్మగారును హత్యచేసి ఆమెవగలు చెండి వస్తువులు, యితర విలువగల వస్తువులు యింటినుండి తీసుకపోయినని చెప్పుటకు తగిన సాక్ష్యములగలవు. సందేహములేదు. సేలమ్మగారు చచ్చిపడియున్న పరిస్థితులను బట్టి యీ విషయం పూర్తిగా రుజువగుచున్నది. ఆమె గొంతు నులుమి చంపబడెనని డాక్టరు తెలిపెను. దొంగతనము రుజువయ్యెను. ముద్దాయికి దొంగతనంతప్పయింకో ఉద్దేశంలేదు. అతనికి దొంగతనం చేసియుండెనని రుజువుచేయుటకు సాక్ష్యమున్నందున, అతనే హత్యచేసెనని తలంతచ్చును. అతనే హత్యచేసెనని చెప్పుటకు ప్రత్యక్ష సాక్ష్యంలేదు.

ముద్దాయి మదరాసు జిల్లాకోర్టు జడ్జి తీర్పు 15 వ తేదీన 1 గం. వచ్చెనని అంతకు ముందు మధ్యాహ్నం హత్య జరిగిన యింటి యాండాతను చూచినట్లు ఎదిరింటివంటమనిషియు, మరికొందరు బంధువులు చెప్పియున్నారు. 11-30 నుండి సాయంత్రం 5 గం. వరకు ముద్దాయి తన యింటనుండెనని ఇన్‌స్పెక్టరు తెలిపెను. 11-30 గం. నుండి 12-30 గం. వరకు ఆ యింటి ఆతనుండెననుట చాల ముఖ్యమయిన విషయము. కంకరపుపొడిలో అరగని ఆహారం ఉండెనని డాక్టరు తెలిపెను. కనుక భోజనం చేసిన ఒక ఘంటలోగా చనిపోయినట్లు అందువలన రుజువయ్యెను. 15 వ తేదీ మధ్యాహ్నము చనిపోయియుండునని డాక్టరు సాక్ష్యంగల్ల తెలిపెను. అప్పుడా ముద్దాయి ఆ యింటనుండెను. 3 గం. అనాడే ముద్దాయి తిరిగి ఆలందూరులో ఆమెయొక్క ఉంగరము రూ. 32 లకు విక్రయించిరి. దొంగిలించిన ఆస్తిఅంతయు ముద్దాయియొక్క ఉంపుడుకత్తె యింట తునిలో దొరికెను. కనుక అతనే హత్య చేసెననియు, దొంగతించెననియు రుజువవుచున్నది.

"సేలమ్మతో తనకు చిరకాల పరిచయమున్నదనియు, తనతో కామేపండుకొని యుండుటకొరకు ఇన్‌స్పెక్టరు ఆమెను చంపెననియు 14 వ తేదీన ఆమెను భర్త కొట్టెననియు, ముద్దాయి అంటాడు. భర్త తనతో నుండి నొల్లవందున, తాను వస్తువులన్ని యిచ్చేసి తనతో రాదలచిందనికూడ ముద్దాయి అంటాడు. ఈ వాగ్వాదం శేలక కల్పితం. సేలమ్మకు ముద్దాయికి పరిచయం వున్నట్లు సాక్ష్యంలేదు. ఇన్‌స్పెక్టరు సదరు రాత్రి 8 గం॥ లకే ముద్దాయి ఆమెతో పండుకొనెననుట నమ్మదగినది కాదు. వస్తువులు భద్రపరిచారకు ఆమె అతని కిచ్చినచో, ఒకగంటలోపల ఒక ఉంగరం ఎందు కమ్మేస్తానో ఇన్‌స్పెక్టరులకి భార్యకు మనస్పర్థలు అన్నట్లు ఒక్క సాక్షికూడ తెలుపలేదు. సేలమ్మ బలమయిన మనిషి, ఒక్క వ్యక్తి పీక నులిపి చంపలేదని, యితరుల సహాయంతో చంపబడియుండునని, ఆమె ఎదిరించి నిరోధించియుండునని, ఈ పరిశీలనచేసిన జాక్టరులు చెప్పుచున్నారు. కనుక ముద్దాయి లిద్దరు హత్యచేసి, దొంగతనంచేసిరని నేను భావిస్తిగ నమ్ముచున్నాను.

"ధార్యాధర్తలు ఉదరంలో అభిమానించినందు కామెను హత్య గావించి, పైగా ఆమెయొక్క శీలమును నిందించుచున్న ముద్దాయి మరింత నీచుడయ్యెను. కనుక ముద్దాయి పీనలకోడు 75 సెక్షను, 302, 397, సెక్షనులప్రకారం శిక్షార్హుడని మేజస్ట్రేటు నిరాక్షేపణ చేసెను. రెండో ముద్దాయి ప్రకాశ్ యింకను దొరకలేదు.

భారత మహిళామండలి

విజయవాడ, జూన్ 26: స్థానిక భారతి మహిళామండలి భవనములో పట్టణపు ప్రజలకు నిషేధించుచు లోగ విజయవాడ [illegible] జనవరి నాటి [illegible] అనులు జరిగిన ఉత్తరువు కొలపరమితి యీ నెల 20 లో అమలు అయినది. కాబట్టి పట్టణాంతర్గతుల [illegible] మహిళామండలి [illegible] ప్రకారంగా [illegible] నిర్మించినారు. అని భారతి మహిళామండలి కార్యదర్శిని శ్రీమతి [illegible] వ్రాసిరి.

NO 6 OF A SERIES

భారతదేశపు 'వర్జీనియా' సంపద

'వర్జీనియా' అంటే భారతదేశం ఎల్లకాలం దిగుమతి కొంటుతూన్న ఒక విదేశీ పదుకని అనుకో నక్కరలేదు. 'వర్జీనియా' అన్నది కేవలం ఒకజాతి పొగాకు. నేల, వాతావరణం అనుకూలించే చోట ఉత్పత్తి అయిన తీన్ మాడింపబడుతుంది.

నల్లమట్టినేల, ఒండ్రుమట్టినేల, మద్రాసు రాష్ట్రంలో కొన్ని ప్రదేశాలు శేమగా ఉండే గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలు ఉత్తమమైన వర్జీనియా పొగాకు పండించేందుకు అన్ని విధాలా ప్రశస్తమైన ప్రదేశాలు. 1945 లో మద్రాసు రాష్ట్రంలో పొగాకు పండించిన ఎకరాల ప్రదేశము 8,28,165 ఎకరాలు. ప్రదేశము ప్రత్యేకం అగుపడేటంది. ఇరవై బ్రహ్మాండమైన పొగదలలో ఒక్క మద్రాసు రాష్ట్రమే భారతదేశపు వర్జీనియా పొగాకు (flue-cured) పెద్ద పొగాకులో సుమారు 96 పాళ్ళు ఉత్పత్తి చేయుచుంది. ఇలాంటి పొగాకు ఇతర దేశాలలో పొగాకు కొన్ని ప్రాంతాలకు విదేశాలు ఉత్పత్తిదార్లు కొనుటకు ఆకర్షిస్తున్నదనడం లో ఆశ్చర్యం లేదు.

భారతదేశపు పొగాకును మిక్కిలి ఎక్కువగా కొనే దేశం బ్రిటన్. 1946 లో బ్రిటన్ మాత్రమే 17,002,000 పౌండ్ల పొగాకు దిగుమతి చేసింది.

GOLDEN TOBACCO COMPANY

ఈ పరిశ్రమలో భారతదేశమందలి దేశీయ సంస్థ లన్నిటిలోను పెద్దది.

GT 145 Greens Adv.



భారత లక్ష్మీ బ్యాంకు లిమిటెడ్,

సెంట్రల్ ఆఫీసు: మద్రాసు 1.

బ్రాంచీలు: కోకాడ, బొబ్బిలి, కాకినాడ, గుడివాడ, గుంటూరు, గవర్నరుపేట, (కోకాడ) కొత్తపేట, [illegible] మచిలీపట్నం, నరసాపూరు, నూజివీడు, రాజారావుపేట, (కాకినాడ) రాజోలు

చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్:
శ్రీ పొ[illegible]తి[illegible]జా.

మూడు మొదలు తొమ్మిది సెలవు రోజు అన్ని బ్రాంచీలలోను ఫిక్సడ్ డిపాజిట్లు తీసికొనబడును. కనీసం 3½% మొదలు 8½% రకు యిస్తబడును. వివరములకు వ్రాసి తెలిసికొనవచ్చును.

భోగరాజు వెంకటరత్నం,
మేనేజింగ్ డైరెక్టరు.

మహామ్స్

అసలైన దాంపత్య సౌఖ్యమునకు

[illegible] చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పదుమాత్రలుగల ఒక పెట్టె చాలును. 3 రోజులలో నైన, యే సమయమైన కూడ ఒక మోతాదు ఆలస్యపడుటకి దుష్ఫలితం గలదు. "మహామ్స్ పిల్స్" వగా - తేరొందిన డాక్టరు మహామ్స్ ప్రైవేట్ పిల్స్ - తయారు తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవన దాంపత్యసౌఖ్యము పొందుకొని పొందకొనుడు. ధర పెట్టె 1-8 రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్ద మెడిసిన్ డీలర్లు దొరకును.

ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, వైదాబజారు, మద్రాసు.

ఒక్క రోజులో తొమ్మిదుగురి హత్య

మలయాలో కమ్యూనిస్టు పైశాచిక కృత్యాలు

సింగపూర్, జూలై 23: మలయాలో వివిధ ప్రదేశములలో మరి యొకరు హత్యకు గురులు హత్య చేయబడిరి. కమ్యూనిస్టు ప్రేరేపిత, దౌర్జన్యకాండ ప్రారంభమైన తరువాత, ఇప్పటికి, మరి దారుణ మైనదిగా. 7 గురు సాయుధ సైనికులు, గోదిమంటాక్ అధికారి లోంగ్ ఫీని జోహోర్లో కాజీ అన్నాం పోలీసుస్టేషన్ కాల్చివేసిరి. కోలాలంపూర్ పరిసరాలల

నోటీసు

శ్రీ బ్రదర్స్ జ్యూట్ మిల్స్, లిమిటెడ్, గుంటూరు యొక్క వర్కు పాపులు, నిలిచేయుటకు అనుభవజ్ఞులగు టర్నర్లు, మౌల్డర్లు కావలయును.

అమ్మకము

ఆయిల్ యింజనులు, బాయిలర్లు, పంపులు, గ్రైండింగ్ మిల్లు, బెల్టింగ్, ఎలెక్ట్రికల్ మోటార్లు, ఎలెక్ట్రికల్ ఫ్యాన్లు, ఇనర్టింగ్ స్టోర్సులు మొదలైనవి అమ్మబడును వివరములకు Ben Ravi & Co Sambava Chambers Pirozshah Mehta Road Fort, Bombay

నోటీసు

కాకినాడ పురపాలకసంఘముయొక్క మాధ్యమికపాఠశాల (Middle School) 5-7-48 తేదినుండి ప్రారంభింపబడును స్థలము సంత చెరువుప్రక్క నున్న మునిసిపల్ పాఠశాల భవనము. ప్రస్తుతము I, II, III-ఫారములు మాత్రము చేర్చుకొనబడుదురు విద్యార్థినులు మరి పిల్లలను యీ నూతన సంస్థలో చేర్చి ప్రోత్సహించ చేయుదురు గా పిల్లలను చేర్చుకొనుటకు ఆఖరు తేది 20-7-1948

(సం) శి. అంకన్న,
కమీషనరు,
కాకినాడ మునిసిపాలిటీ

టెండరు నోటీసు

గవర్నమెంటు వారికి భుక్తపరచ బడిన 1F,551 సంగతులు సరఫరాలను కొనుటకు 1948-49 సం॥ కు 30-వ తేది బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు, మద్రాసు, కీల్పాక్, హారింగ్టన్ రోడ్డులో వున్న సెంట్రల్ ఎక్సైజు కంట్రోలరు ఆర్ జే ప్రింగిల్ గారిచే, టెండర్లు తీసికొనబడును. 30-6-48 తేదిన టెండర్లకు మిలిటరీ వారిచే టెండర్లు విచారింపబడవు టెండరుదారులు సరఫరాలను వారు ఏ సరకు కొనెదరో తెలియపరచవలెను. ఎటువంటి కారణములను తెలుపకయే ఏ టెండరునైనను అంగీకరించుటకుగాని నిరాకరించుటకుగాని మద్రాసు, సెంట్రల్ ఎక్సైజు కలెక్టరు గారికి అధికారము కలదు.

R J PRINGLE
Collector of Central Excise Madras

గ్రైపెలిక్స్ బిడ్డల
అన్ని ఆంధ్ర, దివర వ్యాధులకు, వక్రాయ, బలవర్ధక జీవి
ది సింథెటిక్ మెడికల్ ప్రొడక్ట్స్
ఒంగోలు — మద్రాసు
స్టాక్సు-స్టాండర్డ్ డ్రగ్ & కెమికల్సు కొ
పి టి మద్రాసు

ఆంధ్రదేశమున ఏజంటు కావలెను.

501 సబ్బుతో
ఉతుకబడినది.
ది కాకా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్

ఇండియన్ బ్యాంక్ లి.
హెడ్డాఫీసు "ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు" నార్తు బీచి రోడ్డు, మదరాసు
లోకల్ ఆఫీసులు ఎస్ప్లనేడ్, ఎగ్మూరు, ట్రిప్లికేన్, మౌంట్ రోడ్డు, మైలాపూరు, త్యాగరాయనగరం, పురశవాకం
మద్రాసు రాష్ట్రములో ముఖ్యమైన తావులన్నిటిలోను బొంబాయిలోను బ్రాంచీలు.
సబ్ ఆఫీసులు కలవు.
విదేశపు బ్రాంచీలు కొలంబో, కొలాలంపూర్, పెనాంగు సింగపూరు
జారీచేసి, చందాచేసి
మూలధనము రు 72,00,000
అడిగిన మూలధనము రు. 58,00,000
రిజర్వు నిధి రు 62,00,000
అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును వివరములు బ్యాంకు బ్రాంచీకు ఏ ఆఫీసునుండి యైనను తెలిసికొనవచ్చును
ఎన్. గోపాల అయ్యరు,
కార్యదర్శి

భారతఆర్థికవ్యవస్థాపునర్నిర్మాణము నకుసహకారపద్ధతి తరణోపాయం

ఆంధ్రదేశ సహకారమహాసభలో వాడ్రేవు వియ్యన్నగారి అధ్యక్షప్రసంగం

కంచిలి, జూన్ 27. "దేశము స్వాతంత్ర్యముపొందినది. కాని ఇది రాజకీయ స్వాతంత్ర్యము మాత్రమే. ఆర్థిక స్వాతంత్ర్యముకూడ లభించినప్పుడే అది సంపూర్ణ స్వాతంత్ర్యముకాగలదు. నేటి దేశ ఆర్థిక పరిస్థితులను పరిశీలించిన అట్టి స్వతంత్రత మనకింకను లభించలేదని స్పష్టమవగలదు. మనదేశములో నూటికి 85 మంది వ్యవసాయము వృత్తిగా గలవారు. కాని ఒక్కొక్క వ్యక్తికి కనీ భూమి దామాషాని 3, 4 ఎకరములు మాత్రమే ఈ స్వల్పభూమినుండి వచ్చెడి ఆదాయము సంసార పోషణకు చాలదు భూమిని మరమ్మతు చేయుటకు రైతుఋణములు చేయుచున్నాడు. మనదేశంలో భూమినుండి వచ్చు ఫలసాయము ఇతరదేశములతో పోల్చిచూచిన చాలతక్కువ. ఈపరిస్థితులలో రైతు క్రుంగి పోవుచున్నాడు. ఈక్లిష్ట పరిస్థితుల మార్పునకు ఆర్థిక ప్రణాళికలతో డుంగాలపలసియున్నది. ఇండియా వ్యవసాయపు రాయల్ కమిషనువారి నివేదికలో గ్రామాభివృద్ధికిగల అటంకములనివారణకు సహకారమే మార్గమని యు, వ్యవసాయమే ముఖ్యవృత్తిగాగల ప్రతి దేశములో ఆర్థిక, సాంఘిక, విద్యాభివృద్ధులకు సహజపునాది సహకారమే యనియు, అట్టిసూత్రములు హిందూదేశమునకుకూడా వర్తించవలసినవనియు నిర్ణయించిరి ఇది వాస్తవమనుటలో నెట్టి సందేహములేదు నేడు ప్రపంచమందలి పలు సహకార సూత్రములే ప్రజ్వరిల్లుచున్నవి. యుద్ధానంతర పునర్నిర్మాణమునకు సహకారమే మార్గముగా పరిగణింపబడుచున్నది. సహకార సూత్రములు జీవసూత్రములు. సర్వాంగీణ నివారణములు" అని నేడు యిక్కడజరిగిన ఆంధ్రదేశ సహకార మహాసభలో సభకు అధ్యక్షతవహించిన శ్రీ వాడ్రేవు వియ్యన్నపంతులు గారు ప్రసంగించుచు నుడివిరి

వారు తమఉపన్యాసమున ఇంకను ఈ విధముగ చెప్పిరి.

సహకారోద్యమము మనదేశములో నిప్పటికి 48 సంవత్సరముల ప్రాయము కలది. గ్రామ పరపతి సంఘములలో అపరిమిత సమిష్టి బాధ్యత ముఖ్యనియమము 1906 నుండి 1911 వరకు ఈ పరపతిసంఘములు అతి శీఘ్రగతిని వెంపొందినవి. 1930-వ సం॥రములో ఆర్థికక్షీణత ప్రారంభమై దేశమంతటా వ్యాపించెను. ధరలు పడిపోవుట, ఋణబాధ హెచ్చుట, రేటు స్తిమితమైనను ఇది రలో స్టోర్సు ఉద్యమము, అతి బాల్యావస్థలోనుండి, యీ 1942-1944 సం॥రములలో అమిత వ్యాప్తిని పొందెను. యుద్ధపరిస్థితులవల్ల చేసేతపరిశ్రమకు సాధనములతో సంతరించి సహకార పద్ధతిని ప్రజ్వరిల్లెను యుద్ధానంతరం హిందూదేశపు ఆర్థిక అభివృద్ధి మార్గముల సూచించు ప్రణాళికములు అనేకములు వెలువడెను. అందులో గత 1947 మే నెలలో సరయూ కమిటీవారి నివేదికలోని సిఫార్సుల పరిశీలించుటకుగాను మద్రాసులో అఖిల భారత సహకారుల సమావేశము జరుపబడెను అదే సమయములో అఖిల భారత రిజిస్ట్రారుల సమావేశము కూడా జరిగెను.

దేశములోని ప్రస్తుత దీనపరిస్థితులను అంతరింపచేయుటకు ముఖ్యమార్గము సహకార ఉద్యమమును పెంపొందించుటయే. సహకారమువలననే గ్రామ ఆర్థికోత్పత్తి అభివృద్ధి కాగ దనుటకు సందేహము లేదు

గ్రామవాసి జీవితం సౌఖ్యవంతమగుటకు గ్రామ పరపతి సంఘములను పునరుద్ధరించుట ముఖ్య అవసరమయియున్నది ఇతని వృత్తి వ్యవసాయము ఇతనికి వ్యవసాయమునకు పెట్టుబడి కావలెను పనిముట్లు కావలెను, ఎరువు కావలెను సంసార పోషణకు కావలసిన వస్తుసామగ్రి కావలెను. వ్యవసాయపు పనిలేని కాలములో ఉద్యోగము కావలెను ఈ అవసరములను తీర్చ గలుగునట్లుగా గ్రామములోని పరపతిసంఘమును మార్పుచేయుట అవసరం.

ఈ మార్పులను అమలుజరుపగలవనిన తీర్పు అవసరము సహకారులెంతో గౌరవసీకరించినను, ప్రభుత్వపు సహాయ మవసరము ఒక వేతనపుటుద్యోగిక్రద్దతో రాత్రింపగళ్ళు దీక్షతో పనిచేయు లనియుండును సహకార శిక్షణపొందిన వ్యక్తి నొకనిని ఒక్కొక్క సంఘమునకు నియమించినచో, నెలకు రు. 30 వేతనము నీయవలసియుండును. సంఘములు స్వయం పోషకములు అగునంతవరకు, కొంతద్రవ్య సహాయమును ప్రభుత్వమువారి రిచ్చుట అవసరము.

శ్రీ ప్రకాశంపంతులుగారి మంత్రివర్గము గుత్పత్తి కొనుగోలుదార్ల సహకారసంఘములను ఏర్పాటుచేసిరి ఈ సంఘములు 6, 8 గ్రామాలకు చేరి ఒకటిగా యుండునట్లు, ఇందు ఉత్పత్తిదార్లు, వినియోగదార్లు సంఘములు, సహకారవినియోగదార్ల సంఘములు మంచివియనుటలో సందేహములేదు ఈ సంస్థలు పరపతిమీదకూడ వ్యాపారం చేయుచున్నవి రైతునకు కావలసిన ఎరువులు, ఇనుము, సిమెంటు మొదలుగాగల వస్తువుల పంపకము సహకార సంఘములకు నప్పగింపబడుట ముదావహం.

పండ్ల వ్యాపారమునుకూడ సహకార పద్ధతులమీద అభివృద్ధిచేయవలెను

సహకార భూమి బ్యాంకులు మనరాజధానిలో చాలా ప్రఖ్యాతిగాంచి రైతు ఋణ విమోచనకు మిక్కుటముగా తోడ్పడియున్నవి. రైతునకు అప్పు మూడు తరగతులుగా యివ్వబడుచున్నది. స్వల్పవాయిదా అప్పు వ్యవసాయ పెట్టుబడికి, మధ్యవాయిదా అప్పు భూమి మరామత్తులకు, బావులు కట్టుటకు ఎడ్లకొనుటకు వగైరాలకు, దీర్ఘ వాయిదా అప్పులు భూమికొనుటకు యివ్వబడుచున్నవి. ఈ దీర్ఘ వాయిదాల అప్పును భూమి తనఖా బ్యాంకులు నిచ్చుచున్నవి. స్వల్ప, మధ్య వాయిదా అప్పులను, గ్రామసంఘము లిచ్చుచున్నవి. దీర్ఘవాయిదా అప్పును ప్రాథమిక తనఖా బ్యాంకులద్వారా రాష్ట్రీయ తనఖా బ్యాంకు లిచ్చుచున్నవి వ్యవసాయ పరిణామ పద్ధతిని విచారించుటకు నియమింపబడిన కమిటీ ఒక నివేదికను ఇండియా ప్రభుత్వమునకు సమర్పించెను సాధారణ అప్పునిచ్చు సాహుకారి వ్యవహారములను కట్టుబాటుచేయుట అవసరమనీ, ప్రస్తుత సహకార సంస్థలలో కొన్ని మార్పులు అవసరములనీ, ఆ నివేదికలో తెలియజేయబడెను.

సహకారోద్యమముయొక్క ఉద్దేశములను ఆదర్శములను ప్రజలలో వ్యాపింపజేయుటకు ప్రచారము అవసరము అన్ని మతవాదులు దేశ ఆర్థికోపపత్తి సహకార సూత్రముననే జరుగవలెనని అంగీకరించియున్నారు ప్రచారమును ఉపన్యాసముల మీద నడిపిన అంత ఫలవంతముగా నుండజాలదు ఆదర్శములతో ప్రచారముచేయుట అవసరము. ఇందుకు ధనమవసరము. ఆంధ్రప్రాంతములోని సహకార సంఘములన్నియు యిందుకు సహాయం చేయవలెను

సహకారోద్యమ వ్యాప్తికి ప్రభుత్వ సహాయం విరాళములిచ్చుటతో సరిపోదు పాఠశాలల్లో సహకారమును ఒక నిర్బంధంగా నియమించుట అవసరము. ఇందుకు వలయు పుస్తకముల వ్రాయించవలెను. రైతు అభివృద్ధి, ప్రజా ప్రభుత్వపు ప్రధాన కర్తవ్యము వారికి సౌకర్యముల నొసగుటకు రాష్ట్రఆదాయములో కొంత భాగమును ప్రత్యేకించుట అవసరము.

గ్రామ పరపతి సంఘముల తణిఖీ నిమిత్తం స్థానికయూనియన్లు స్థాపింపబడెను సెంట్రలు బ్యాంకులు వీటిద్వారా తణిఖీని జరుపుచున్నారు సహకారోద్యమ వ్యాప్తి ప్రణాళికలో నీయూనియన్లకు ముఖ్య స్థానమున్నది సహకారులు, యీ విషయమును గమనించవలెను మన చెన్నరాష్ట్రము భారతదేశ సహకారోద్యమములో అగ్రస్థానము వలంకరించియున్నది. సహకారులందరు యీ అగ్రస్థానమును మరొక రాష్ట్రము ఆక్రమించకొనకుండా పాటుపడుదురని, హెచ్చరించుచు ఇక విరమించుచున్నాను.

కృతజ్ఞత

నాతండ్రి, మద్ది వెంకటరంగయ్యగారి మరణ సంతర్భమున వ్యక్తిగతముగాను సంఘముల తరఫునను వారు పరామర్శలను పంపిన అశేషమంది మిత్రులకు, బంధువులకు యావన్మందికి హృదయపూర్వక కృతజ్ఞతాపూర్వక వందనములు తెలుపుచున్నాను ఒక్కొక్కరికి ప్రత్యేకముగా ప్రత్యుత్తరమియ్యలేనందుకు మన్నింపగోరుచున్నాను

మద్ది సుబ్బన్న,
గుంటూరు.

టెండరు నోటీసు

మదరాసు కార్పొరేషను

పీపుల్సుపార్కులో స్పోర్టు అరేనాకు వళ్లు ద్వారములవద్ద సర్కిక్ మరుగుదొడ్లు, గేట్లు, బుక్కింగు ఆఫీసులు వగైరాలు నిర్మించుటకు మద్రాసు కార్పొరేషను కమిషనరుగారిచే 6-7-48 తేది సాయంత్రం 3 గంటల రకు టెండర్లు తీసుకొనబడును. పనిలోని కంట్రాక్టుభాగము సుమారుగ రు 1,25,000/-లు వుండును

ధరావతు పైకు క్రింద రు 8,000/-లు కార్పొరేషను ట్రెజరీలో చెల్లించి, ఆచూనాను టెండరుతో జతపరిచి పంపవలెను. పెట్టు 1 కి పదిరూపాయలు చెల్లించి, టెండరు పెటు, ప్లానులు, ఇంజనీరువారి ఆఫీసునుండి పొందవచ్చును.

రిప్పన్ బిల్డింగ్సు,
తేది 25-6-48

సి. నరసింహం,
కమీషనరు

THERE IS NONE BETTER THAN
"Bentex"
Strap & Bracelets
"BENTEX" BOMBAY 7.

తేది 30-6-48 ఆంధ్రదేశమంతటా ముఖ్యకేంద్రములలో విడుదల

తారాగణం:
గగ్గయ్య, సి. యస్. ఆర్. ఆంజనేయులు, ఋష్యేంద్రమణి, రాజారావు, సుందరమ్మ, కేసరి, కుంపట్ల, మాష్టరు పద్మనాభం, వెంకటేశ్వరులు.

ఆంధ్ర:- ఫేమస్ పిలిం సర్క్యూట్.
రాయలసీమ:- శ్రీ సాయినాథటాకీ డిస్ట్రిబ్యూటర్సు, గుంతకల్.
ఇతర వివరాలకు:- మురళీపిక్చర్సు, మద్రాసు 14.

ఆంధ్రదేశములో ఎక్కువగా బహుమతులు పంచిన గ్యారంటీ కంపెనీ!

రూ. 20,000 గెలవండి!

గవర్నమెంటు రిజిస్టర్డు నెం. 642 — పోటీ నెం 7

దీనియొక్క సీలు అన్నరు మద్రాసు ప్రెసిడెంసీ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారివద్ద సీలుచేసి వుంచబడినది. సీలు అన్నరుతో అంతా రైటుగా పంపినవారికి రు 12,000 లు మొదటి బహుమతి, మొదటి రెండువరుసల రైటుగా పంపినవారికి రు 5,000 రెండవ బహుమతి. మొదటి ఒకవరుస రైటుగా పంపినవారికి రు. 2,000 లు మూడవ బహుమతి మొదటి రెండు సంఖ్యలు రైటుగా పంపినవారికి రు 1,000 నాలుగవ బహుమతిన్నీ ఇవ్వబడును

పోష్టు చేయుటకు ఆఖరు దినము 10-7-48
ఫలితములు 20-7-48
ప్రవేశరుసుము 1 చతురమునకు రు. 1-0-0. 6 చతురములకు రు. 5-0-0 లు.

యీ చతురములో 12 మొదలు 27 వరకు గల సంఖ్యలు వాడి, అడ్డము, నిలువు, మూలగాగాని వేసి కూడినచో 78 మొత్తం రావలెను ప్రతి చతురములోను ఒక సంఖ్య ఒకసారి మాత్రమే వాడవలెను ప్రవేశరుసుము మనియార్డరు ద్వారా గాని, పోష్టల్ ఆర్డర్ ద్వారా గాని, పంపి తెల్లకాగితంపైని యెన్ని చతురములైనా వేసి 6 చతురములుకు రు/-లు చొప్పున పంపవలెను మనియార్డరు కట్టిన రశీదు చతురములతోపాటు పంపవలెను ఫలితములకు 0-1-6 కవరుపై మీ అడ్రసు వ్రాసి పంపవలెను. ప్రవేశరుసములను బట్టి పై బహుమతులు సామ్యమార్చబడును. యీ పోటీ విషయములో మేనేజరుగారి తీర్పు ఖాయముగా నుండును మద్రాసులో వున్నవారు మా ఆఫీసుకు 10-7-48 సాయంకాలం 5 గంటలవరకు వచ్చి చతురములు సామ్యకట్టవచ్చును

70

నెం 5	కీలు	అన్నరు	
16	15	18	21
20	19	14	17
11	12	25	22
23	24	13	10

మనియార్డర్లు చతురములు యీక్రింది అడ్రసుకు పంపవలెను.

THE PRABHAT TRADING CO., (A. M)
16, Sunkurama Chetty Street, MADRAS, 1.

తగ్గిపుధర రు 18/-.

మోడల్ నెం. 876

స్పెషల్, రాళ్ళు అమర్చిన వాచీలు బొమ్మలో కనపడు మాదిరి ఆకారము 2 సంవత్సరాల గ్యారంటీ
14 కైరెట్ గుండ్రం/చతురం ఆకారము రు 18/-
14 కైరెట్ మేలిరకము రు 20/-
14 కైరెట్ సెంటర్ సెకండ్ రు 22/8-
రాళ్ళు బిగించు ఆకారము రు 24/-
14 కైరెట్ చిన్నది 9½" సైజు రు 30/-
14 కైరెట్ పెంటధి సెకండ్ రు 32/-
రాళ్ళు బిగించరుపు, రోల్డుగోల్డు రు 48/
15 కైరెట్ బ్లాక్ ఎనామిలు క్రోమియంతోను రు 37/
14 కైరెట్ చిన్నది 9½" సైజు రు 45/-
16 రాళ్ళు రోల్డుగోల్డు తోను రు 6[illegible]/-

ఏ రకము వాచీ అర్డరుపైనా ఒక "రాజా-కాంపెన్ పెన్ ఉచితం పోష్టేజి అ 14 అ మి.

YOUNG INDIA WATCH CO (A/P)
Post Box No 6744, Calcutta.

భవిష్యద్వాణి

నీ విషయం మై 1948 సం॥లో ఏమి జరుగబోవును?

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ నీ సరియైన భర్య గురించిన్నీ నీవు తెలియకూడ కోవ గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపై నీ కిష్టమగు ఒక పువ్వు పేరున్నూ నీవు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితి మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోపు నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, నీ వ్యవహారములో నీకు జయము కలుగును. నీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, ఎరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ధనవ్యయలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా తెలియవారిగా వ్రాసి రు 1-4-0 లకు మాత్రము వి పి గా పంపగలము (వి. పి. ఛార్జీలు ప్రత్యేకము) దుష్టగ్రహము లేవైన ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుదుచేయదమగును. వివరములు మా పూర్వపైని పంపబడును మేము పంపిన లోగట్టా నీకు తృప్తిగానుండని యెడల, పైకము వాపసు చేయబడును ఒకసారి పరీక్షించి చూడుడు

పండిట్ దేవదత్ శాస్త్రి, రాజజ్యోతిషి,
(ఎ. బి. ఎం) కర్తర్‌పూర్ (ఇ పి)

Pt DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI
(A. B M) KARTARPUR (E P)

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty St G T Madras.